
# తొలిసంధ్య

**- పి.వి.డి.ఎస్.ప్రకాష్**

''ఏయ్, ఇంకా ముందుకు వెళ్లకు. చీర తడిసిపోతుంది. చూడు, ఎంత పెద్ద కెరటం వస్తోందో...?'' చేయి ఆసరాగా ఇస్తూ ఆమెకు హెచ్చరికలు చేస్తూ అతడు- నవ్వుతూ, తుళ్లుతూ అతడిని అల్లరి పట్టిస్తూ ఆమె-

అతడూహించినట్లే ఓ పెద్ద కెరటం వచ్చి వారిద్దరినీ అభిషేకించింది. అంతే వేగంగా మళ్లీ వెనక్కి వెడుతున్న ఆ కెరటం తాకిడికి కాళ్ల కింద ఇసుక జారిపోతుండగా ఒకరిపై ఒకరు ఆనుకుని నిలదొక్కుకుంటూ వారిద్దరూ. వారిద్దరినే చూస్తున్నాడు అభిషేక్, అరగంట నుంచీ. చూడ ముచ్చటగా ఉందాజంట. ఎంత చూసినా తనివి తీరని దృశ్యంలా కనెప్పలు కూడా వాల్చడం మరచి మరీ చూస్తున్నాడు అభిషేక్ వారిద్దర్నీ.



ఆడది ఓ సగం. మగాడు మరో సగం. ఈ రెండు సగాలు కలిస్తేనే సంపూర్ణత్వం. ఆ సంపూర్ణత్వానికి అర్ధంలా, అచ్చమైన, స్వచ్ఛమైన అద్దంలా ఆ ఇద్దరూ కన్పించారు అభిషేక్ కళ్లకి.

'ఓ అందమైన సాయంకాలపు క్షణాల్ని ఎంత మధురంగా ఖర్చు చేస్తున్నారో కదా! కొన్నేళ్లు గడిచాక గుండె తలుపులు తెరచి చూస్తే అప్పటికీ తాజాదనం ఏమాత్రం వీడని ఈ క్షణాలు వారికెంత స్ఫూర్తిని స్తాయో' అనుకున్నాడు అభిషేక్.

'ప్చ్!' నిట్టూర్చాడతడు. తోడు లేని ఒంటరి జీవితంలోని అలసట తెలుస్తోందతడికి. లేచి నిలుచున్నాడు. నడక ప్రారంభించాడు. వెనక్కి తిరిగి చూస్తే తను విడిచి వెడుతున్న ఒక్కో పాదముద్ర దిగులుగా. అల్లంత దూరంలో జాలరుల పిల్లలు కాబోలు గోచీలు మాత్రమే ధరించి అలలతో ఆడుతున్నారు. ఇంకో చోట ఇసుక తిన్నెపై ఓ వృద్ధ జంట ముచ్చట్లాడుతోంది.

చుట్టూ ఇందరున్నా వేధిస్తున్న ఒంటరితనం. అది ఈరోజు మరీనూ.

అవును-

మున్నెన్నడూ లేనివిధంగా ఒంటరిననే బాధ అభిషేక్‌కి ఈరోజు అధికమైంది. రూంకి వెళ్లబుద్ధి కావడం లేదు. స్నేహితులతో గడపాలన్పించడంలేదు. ఉదయం నుంచీ అంతే! ఆఫీసుకి సెలవుపెట్టిమరీ ఊరంతా బలాదూర్‌గా, పిచ్చి పిచ్చిగా తిరిగాడు.

ఆఖరికి, ఈవేళకి ఇలా ఈ సముద్రపు ఒడ్డుకి చేరుకున్నాడు. గుండెల్లో వేనవేల సుడిగుండాలు అలజడి రేపుతున్నా గంభీరంగా కన్పించే సముద్రుడు తన బాధ కాస్తయినా సేద తీరుస్తాడని వచ్చిన అభిషేక్‌కి ఇక్కడ కూడా ఆ బాధ ద్విగుణీకృతమైంది. ముఖ్యంగా ఆ జంటని చూసిన తర్వాత మరీనూ.

ఈరోజే నీలిమ పెళ్లి. మరో రెండు గంటల్లో మరో వ్యక్తి సొంతం కాబోతోందామె. రూంకెళ్లే సందు చివర్లో షామియానా ఆ సంగతిని పది మందికీ చెబుతోంది గర్వంగా.

ఆ పరిసరాల్లో కన్పిస్తున్న అతిధుల కొత్త ముఖాలు ఓ ఇద్దర్ని పెళ్లి సంకెళ్లతో ఒకటిగా చేస్తున్నామనే సందడితో కళ కళ లాడుతున్నాయి.

మధ్య మధ్యలో మోగుతున్న బాజాలు, భజంత్రీలు-

గడపకు పూసిన పసుపు కుంకుమలు-

ఆ ఇంటికి కట్టిన మామిడి తోరణాలు-

ఇవన్నీ జరుగనున్న శుభకార్యానికి సాక్షులుగా ఉన్నాయి. నీలిమకు పెళ్లి. ఆ భావనే భరించలేకపోతున్నాడు అభిషేక్.

నీలిమ-

బాపు గీసిన బొమ్మలా, బాలు పాడిన పాటలా ఎంత హృద్యంగా ఉంటుందో కదా! ఉద్యోగమంటూ వచ్చి రూంలో చేరిన వెంటనే మొదట అభిషేక్ చూసింది నీలిమనే.

ఓ ఉషోదయాన రూం కిటికీ రెక్కలు తెరచీ తెరవగానే

ఆ అందాల అపరంజి బొమ్మ కన్పించింది.

వాకిట్లో రంగు రంగుల ముగ్గులు వేస్తూ ఆమె, ఆమ నిలా. అప్పటికి ఆమె పేరు నీలిమని అతడికి తెలియనే తెలీదు. సన్నగా మంచు కురుస్తున్న ఆ చలివేళ చుక్క చుక్కనూ కలుపుతూ, అడపాదడపా అలవోకగా కదులుతున్న ముంగురులను సరి చేసుకుంటూ ముగ్ధ మోహనంగా కన్పించిందామె.

అదే రూపం అభిషేక్ గుండెల్లో ముద్రితమైంది. ఇక, ప్రతిరోజూ ఉదయాన్నే ఆ కిటికీ దగ్గర నిలుచోవడం అభిషేక్‌కి ఆనవాయితీగా పరిణమించింది.

ఉద్యోగం పేరుతో ఊరికి, తల్లిదండ్రులకూ దూరంగా వచ్చినా అపరిచితుల నడుమ కొత్త ప్రదేశంలో ఉంటున్నానన్న బాధని కన్పించకుండా చేసేసింది నీలిమ. ఆ అమ్మాయితో కొన్ని యుగాల స్నేహమున్నట్లు మధురమైన ఊహ. ఆమెనే అలా చూస్తూ ఉండిపోతే చాలనిపించే తహతహ.

ఆ తర్వాత ఆ కిటికీ రెక్కలు ఎన్నడూ మూసి వేయడం ఎరుగడు అభిషేక్. కిటికీలోంచి గదిలోకి ప్రవహించే కొత్తగాలి నీలిమ కబుర్లు మోసుకొస్తున్న ఫీలింగ్.

ఆ అమ్మాయి తండ్రి 'టెలికమ్యూనికేషన్స్'లో చిరుద్యోగి. ఓ తీరిక వేళ పరిచయం చేసుకున్నాడతడిని అభిషేక్. అపుడే మాటల్లో తెలిసింది ఆమె పేరు నీలిమని. ఇంటర్ స్టూడెంటని.

కాలేజీకెడుతూ ఆమె పుస్తకాలను గుండెలకు హత్తుకుంటే, ఆ పుస్తకాలే తానైపోవాలనే కాంక్ష. ఘల్ ఘల్ మంటూ గజ్జెల సవ్వడి చేస్తూ ఆమె సుతారంగా నడుస్తుంటే ఆమె అడుగులు కందకుండా అరచేతులుంచాలనే కోర్కె. కాటుకలద్దిన కళ్ల చివరి నుంచీ ఆమె చూపులు పలుకరిస్తుంటే పండుగలన్నీ మూకుమ్మడిగా వచ్చి సందడి చేస్తున్న అనుభూతి. ఒక వయసుకి ఒక్కో ఆశ. లక్ష్యం. చిన్నతనంలో చదువు, ఆ తర్వాత ఉద్యోగం లక్ష్యాలైతే- ఇపుడు అభిషేక్ లక్ష్యం ఆమె. ఆమెని తన జీవితంలోకి ఆహ్వానించాలని ఆశ.

ఆ ఆశ తీరేదెలా? ఆమెతో మాట్లాడినా పొడిపొడి మాటలే తప్ప మాటలు దొర్లవు. అసలు అవకాశమే చిక్కదు. కారణం చాలా చిన్నదే-

ఆమె చదువుతోంది. తాను ఉద్యోగం చేస్తున్నాడు. కలిసి మాట్లాడి మనసిచ్చి పుచ్చుకోవాలనుకున్నా కాలం కలిసి రావడంలేదతడికి.

కాలేజీకని ఆమె ఇంట్లోంచి బయలుదేరగానే అనుసరించాలనుకున్న విద్యార్థి దశ వీడిన 'ఉద్యోగి' అడ్డొస్తున్నాడతడికి.

ఏమీ పాలుపోని పరిస్థితి. అయినా, అనుక్షణం ఆమె ధ్యాసే. కళ్లు తెరచినా, మూసినా ఆమె రూపం.

గుండె వాకిట్లో బుట్టబొమ్మలా కూర్చుని ముగ్గులేస్తూ ఆమె. ముంగురులు సవరించుకుంటూ ఓసారి, చిరుదరహాసాలొలికిస్తూ మరోసారి, లేడిపిల్లలా కాలేజీకెడుతూ- ఇలా, ఎన్నెన్ని భంగిమలు నీలిమవి.

''నీలిమా! నువ్వు నా జీవితంలోకి రావూ...'' ఈ ప్రార్థన ఆమెకు చేరాదెలా?

ప్రేమలేఖ రాయడమా? పెద్దలతో సంప్రదించడమా? ఆలోచిస్తుండగానే ఆ కబురు తెలిసింది అభిషేక్‌కి. ఓరోజు ఆమె తండ్రి కలిసి చెప్పేసాడు నీలిమకు పెళ్లని. పైసంబంధం కానేకాదని. మేనరికమేనని. అబ్బాయి స్టేట్స్‌లో డాక్టరని. నీలమకు కూడా అతడంటే ఇష్టమని.

ఆమాట చెప్పడమేమిటి, వారం తిరక్కుండానే ఆ సందులో పెళ్లి వాతావరణం అలముకుంది. వచ్చీపోయే అతిథుల సందడితో ఆ ఇల్లు పెళ్లిళ్లుగా మారిపోయింది.

మరో రెండు గంటల్లో నీలిమ మరొకరి సొంతం కాబోతోంది. ఇపుడు అభిషేక్ ఎదుట లేదు నీలిసంద్రం. అతడి కళ్లలోనే కాపురముంది. దూరంగా అలలతో ఇంకా ఆడుకుంటున్న ఆ జంట అతడి కళ్లకు మసక మసగ్గా కన్పిస్తుంటే కనీసం కన్నీరైనా తుడుచుకునే ప్రయత్నం చేయలేదు అభిషేక్.




• • •

పెళ్లితంతు ముగిసింది. నీలిమ భర్తతో కలసి స్టేట్స్‌కి వెళ్లిపోయింది.

రూం కిటికీ తెరిస్తే ఎదురుగా శూన్యం. తన ముగ్గులతో ఉషోదయాన్ని స్వాగతించే బాపు బొమ్మ మాయమయ్యేసరికి గువ్వ ఎగిరిపోయాక మిగిలిన గూడులాంటి శూన్యం.

అయినా, ఆమె అందెల రవళి అభిషేక్ చెవుల్లో ఇంకా గింగురు మంటూనే ఉంది. ఇక, ఆ కిటికీ రెక్కలు తెరవడం మానేసాడతడు.

ఆఫీసు నుంచి రూంకి రావాలన్నా దిగులే. నీలిమ మెళ్లో 'తాళిబంధం' పడినా ఇప్పటికీ అభిషేక్ మనసులోని మగువ మాత్రం ఆమె. ఏ తాళి అడ్డగిస్తుంది అతడి ఊహని 'ఇది తప్పని'?

అతడాలోచిస్తూనే ఉంటాడు నీలిమ ఇప్పుడేం చేస్తుందోనని. ఓ అర్ధరాత్రివేళ ఆ ఆలోచన వస్తే చాలు, ఇక ఆ రాత్రి నిద్రకి సెలవ్.

ప్రతిరోజూ సూర్యోదయమవుతున్నా అభిషేక్ గుండెల్లో మాత్రం చీకటే.


• • •

ఆరోజు-

ఆఫీసుకెళ్లగానే కొత్తముఖం ఎదురైంది అభిషేక్కి.

'ఎవరా...?' అని నివ్వెరపోయి చూస్తోంటే సహో

## కివీ




అత్యధిక ఆహారపు విలువలు కలిగిన పండు ఏదో మీకు తెలుసా? యాపిల్‌గానీ, అరటిపండో, మామిడిపండుగానీ అంటున్నారా? కాదుసార్! రుట్‌గర్స్ యూనివర్శిటీలో వివిధ రకాల ఫలాలపై పరిశోధన జరిగింది. అప్పుడు 'కివీ' అనే పండు, అన్ని పండ్లకన్నా ఆహారపు విలువలు హెచ్చుగా కలదని తేలింది. 27 పండ్లపై ఆ పరిశోధన జరిపారు. ప్రథమ స్థానం కివీ ఆక్రమించగా, ద్వితీయస్థానం బొప్పాయి పొందింది! మూడవ స్థానం బత్తాయిది. నాల్గవస్థానం మామిడిది. చిత్రమేమిటంటే, యాపిల్ పండు అట్టడుగు స్థానంలో ఉంది. అయితే ఈ కివీ ఎక్కడ లభించేదీ పరిశోధకులు చెప్పలేదు.

## చెవిలో 80 ఈగలు!

ఆస్మాషేక్‌బాబు ఆమె పేరు. 10 సం.రాల ఆ బాలిక ఔరంగాబాద్‌లో నివశిస్తోంది. ఒక రోజున చెవిలో తీవ్రమైన నొప్పి రావడంతో, తలిదండ్రులు ఆ బాలికను హాస్పటల్లో చేర్చారు. డాక్టర్ ఆమె చెవిని చూసి ఆశ్చర్యపోయాడు. ఆ బాలిక చెవిలో నుంచి అనేక ఈగలు బయటకు రాసాగాయి. పిమ్మట చెవి, ముక్కు, గొంతుకకు సంబంధించిన స్పెషలిస్ట్‌లు 80 ఈగలను ఆస్మా చెవిలోనుంచి తీశారు. అన్ని ఈగలు ఆమె చెవిలోకి ఎలా వెళ్లాయి- అనేది మిస్టరీ.
ఒక స్పెషలిస్ట్ అన్నాడు- ''ఒక ఈగ ఆమె చెవిలోకి ప్రవేశించి, లోపల గుడ్లు పెట్టి ఉంటుంది. ఆ గుడ్ల నుంచి ఈగలు రూపొంది ఉంటాయి'' అని.

- కొడిమెల

ద్యోగి పరిచయం చేసాడామెను- 'మిస్ మీరా. రిసెప్షనిస్ట్‌గా జాయినింది.'

అభిషేక్ గుండె కాన్వాస్‌పై బాపూ గీసిన మరో బొమ్మ నవ్వినట్లయింది. లిప్‌స్టిక్ రాసిన ఎర్రెర్రని పెదాలు ఊరిస్తుంటే మరోలోకం తలుపులు తెరచుకున్నట్లయింది అభిషేక్‌కి.

''హలో, అభిషేక్. మీ ఫ్రెండ్ కాల్. ప్లీజ్ టాక్'' ఫోన్ తీగెను, వీణె తీగెలా మార్చేసి సుస్వరాన్ని పలికిస్తుంటే అభిషేక్‌కి మళ్లీ తీయతీయని దిగులు.

తేనెలొలికే కంఠం ఆమెది. ఫోన్‌లో ఆమె మాట్లాడుతుంటే నెమ్మదిగా ఓ ప్రేయసి గుస గుసలాడుతున్న ఫీలింగ్. ఇంకా ఇంకా వినాలన్పించే భావన. కానీ, ఏం మాట్లాడమనగలడు? నీలిమ లేని వెలితి మటుమాయమవుతున్న దశ. రూంకన్న ఆఫీసు పదిలం అన్పించేది అభిషేక్‌కి.

పని లేకున్నా ఎక్కువ సమయం ఆఫీసులోనే గడిపేందుకు ఇష్టపడుతున్నాడిపుడు. ఆమె ఒకరోజు సెలవు పెడితే చాలు మళ్లీ విషాదం నేనున్నానంటూ అభిషేక్‌ని పలుకరించేది. ఇపుడు అతడి ఊహలన్నీ మీరా చుట్టూనే. ఆమె పేరు తలచుకుంటే చాలు మనసు బృందావనమవుతుంది. వేడి ఊపిరి వేణువవుతుంది.

ఆరోజు ఆదివారం- గది తలుపు చప్పుడైతే తీసాడు అభిషేక్. ''మీరా...?!'' అన్నాడు ఆశ్చర్యంగా.


''ఎంత గడుసువారు మీరు. ప్రశ్ననీ, పేరునీ ఒకే వాక్యంలో జోడించారు.'' అంటూ ఎంటరైంది మీరా గదిలోకి. ఆమె చేతిలో పసుపు రాసిన శుభలేఖ.

''చెప్పడం మరిచాను. వాసవీ కళ్యాణమండపంలో ఈనెల 20న నా పెళ్లి. ఆఫీసులోనే పెళ్లికార్డులు పంచొచ్చు. కాని, ఇలా ఇంటికి వచ్చి ఆహ్వానిస్తే ప్రత్యేకత వుంటుందని...'' ఆమె చెబుతోంది.

అర్థంకావడంలేదు అభిషేక్‌కి. మళ్లీ తోడులేని ఒంటరి నడకలోని అలసట గుర్తొచ్చిందతడికి.

అరగంట తర్వాత-

మళ్లీ నడుస్తున్నాడతడు ఇసుకలో ఒక్కో పాదముద్రను జారవిడుస్తూ. గుర్తు తెచ్చుకుంటున్నాడతడు తన ఊహల్ని అల్లేసిన అల్లరి ప్రియురాళ్లని. ప్రియు'రాళ్లు' కాబట్టి కఠినంగా ఉండే జవ'రాళ్ల'ని. ఇంటర్ చదువుతున్న రోజుల్లో కొత్తగా పైటేసిన పక్కింటి పార్వతి మసక చీకట్లో పంచి ఇచ్చిన దొంగముద్దు ఎంగిలిని గుర్తు తెచ్చుకున్నాడు అభిషేక్.




తర్వాత కాలేజీలో పరిచయమైన వెంటనే మనసు దోచేసిన రెండు జెళ్ల సీతని గుర్తు తెచ్చుకుంటున్నాడు.

మరో అడుగు వేసాడు అభిషేక్. మరో పాదముద్ర ఇసుకలో. పక్కనే నీలి సంద్రం హోరు.

ఆ పాదముద్ర- నీలిమ.

మరో అడుగు- మీరా. మలి సంధ్యవేళ. ఆకాశం అరుణిమ దిద్దుకుంటోంది.

''సంధ్య ఎంత అందంగా ఉంది'' అనుకున్నాడు అభిషేక్. చటుక్కున సంధ్య గుర్తొచ్చిందతడికి. సంధ్య, తన మేనమామ కూతురు. చిన్నప్పట్నుంచీ తనపైనే ఆశలు పెంచుకున్న మరదలుపిల్ల. ప్రేమించి పెళ్లి చేసుకోవాలనుకునే తపన, తాపత్రయంతో తాను నిర్లక్ష్యం చేసిన యువతి. ఎప్పటికైనా తన మెడలో బావే తాళి కడతాడన్న నమ్మకంతో ఇన్నాళ్లుగా ఎదురుచూస్తున్న వనిత- సంధ్య. సంధ్య గుర్తొచ్చింది అభిషేక్‌కి ఈ మలిసంధ్యవేళ.

''సంధ్యా...'' గట్టిగా- అరిచాడు అభిషేక్.

అభిషేక్ కేకకి. పక్కనే స్నానమాడుతున్న జాలరుల పిల్లలు నిశ్చేష్టులై నిలుచున్నారు క్షణంసేపు ఏమిటో అర్థంకాక. అభిషేక్ మనసులో ఇపుడు ఒకటే ఆలోచన.

అసలు ప్రేమంటే ఏమిటి? నిజంగా తాను ప్రేమిస్తున్నాడా? ఒకవేళ తన ప్రేమ నిజమైతే తన ఊహల్లోకి ఇంతమంది ఆడపిల్లలు స్వేచ్ఛగా ఎలా రాకపోకలు సాగిస్తున్నారు? అయినా, తన గుండెగది ఇప్పటికీ 'టులెట్' గా ఎందుకుండిపోయింది? సమాధానం దొరికిందతడికి. 'ఏ అమ్మాయినీ తను నిజంగా ప్రేమించలేదు. అవును, తనసలు ప్రేమించనే లేదు.' అనుకున్నాడు అభిషేక్. కానీ, తనూ ప్రేమించాడు 'ప్రేమ' అనే మధురోహని. అందుకు ఆలంబనగా ఒక్కో ఆడపిల్లనీ వెతుక్కున్నాడు. నిజంగా జరిగిందిదీ. తానే ఆదర్శ, అమర ప్రేమికుడైతే కథ మరోలా ఉండేది. తాను విపరీతంగా అభిమానించిన ఏ ఒక్క ఆడపిల్ల దక్కనినాడు తన గుండె బద్దలయి ఉండేది. అలా జరుగనేలేదు.

పార్వతి, సీత, నీలిమ, మీరా...! ఎందరు మారినా మరో బాపు బొమ్మ కోసం ఎదురు చూస్తూనే ఉన్నాడు. ఎందుకు? ఆ అమ్మాయిని ఆలంబనగా చేసుకుని ఊహల్లో ముందుకు సాగేందుకు. అంతే-

''సంధ్య. సంధ్య నిజమైన ప్రేమికురాలు. అందుకే, తనకోసమే ఇంతకాలం వేచి ఉంది.'' అనుకున్నాడు అభిషేక్.

రూంకి చేరుకుని గబగబా సూట్‌కేస్ సర్దుకుని పరుగు తీసాడు అభిషేక్. అతడికి ఇపుడే తెలిసింది- తనకోసం తూర్పువెళ్లే రైలు కాచుకుని ఉందని. ఎక్కవలసిన రైలు జీవితకాలం లేటనే సామెత నిజం కాకూడదనుకుంటూ రైల్వేస్టేషన్లోకి అడుగుపెట్టాడు అభిషేక్. టికెట్ తీసుకుని అభిషేక్ రైలెక్కగానే గార్డు పచ్చజెండా ఊపాడు.

రైలు నెమ్మదిగా కదిలి వేగం పుంజుకుంది. ఇపుడతడు చేరవలసిన గమ్యానికి ఈరైలు తొలి సంధ్యవేళకు చేరుస్తుంది. సూర్యుడు తొలి తొలి కిరణాలతో జగతిని పలకరించేవేళ-

అతడు ట్రయిన్ దిగుతాడు. సన్నగా మంచుకురిసే ఆచలివేళలో వాకిట్లో ముగ్గులేస్తూ ఓ ముద్దుగుమ్మ అతడిని స్వాగతిస్తుంది. ఆ ముద్దుగుమ్మపేరు- సంధ్య.

★